శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సంగంలో యోగా చేసిన పోలీసులు



**సంగం మే 30 ప్రభాతవార్త** సంగం హైస్కూల్‌లో జిల్లా ఎస్‌పి అజితా వెజెండ్ల ఆదేశాల మేరకు యోగా శిక్షణా కార్యక్రమాన్ని ఎస్ఐ బోజ్యా నాయక్ నేతృత్వంలో నిర్వహించారు. పోలీసు సిబ్బంది, స్థానికులతో కలసి ఎస్ఐ యోగా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు విధి నిర్వహణలో బత్తిడిని తగ్గించేందుకు యోగాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. శారీరక ,మానసిక ఆరోగ్యానికియోగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో యోగాను ఆలవాటు చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగానే ఉత్తమమార్గమని అవగాహన కల్పించారు.

## జడ్పిలో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, మే 30, ప్రభాతవార్త** శనివారం నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇద్దరుకి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో కారుణ్య నియామకాలు పత్రాలు అందించారు. గుమ్మా నంద కుమార్‌ని ఆఫీస్ సబార్డినేట్‌గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కోట, షేక్. లీనా లిహాజ్‌ని ఆఫీస్ సబార్డినేట్‌గా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, జలదంకి మండలాల్లో నియమించబడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన వైద్యశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

- రోగుల కష్టాలు లోపాలను సవాల్‌గా తీసుకున్నా
- సరి చేసుకోకుంటే కఠినంగా వ్యవహరిస్తాం
- రానున్న ఆరు నెలల్లో అన్ని సరిచేస్తా
- మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తా
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు వైద్యం, మే 30, ప్రభాతవార్త** నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రోగుల కష్టాలు, లోపాలను సవాల్గా తీసుకున్నానని సంబంధిత కాంట్రాక్టర్లు, వైద్యులు, సిబ్బంది సరిచేసుకోకుంటే కఠినంగా వ్యవహరిస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన నెల్లూరు జిజిహెచ్‌లో నన్ను ప్రశ్నించవచ్చు కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిజిహెచ్‌లో పలు లోపాలను గుర్తించారు. పారిశుధ్య కార్మికులు 214 మంది విధుల్లో ఉండాల్సి ఉండగా 145 మంది మాత్రమే హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి నోటీసులు జారీ చేశారు. రోగులకు సరఫరా చేసే ఆహారం, మెనూ ప్రకారం సరఫరా కాకపోవడంతో చర్యలకు ఉపక్రమించారు. అల్ట్రా సౌండ్ పరీక్షల కోసం వచ్చే రోగులకు సరైన సమాధానం కూడా చెప్పడం లేదని, సేవల్లో ఆలస్యం జరుగుతుందన్న ఓ మీడియా మిత్రుడు సూచన మేరకు స్పందించి వైద్యులు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుడుగా జిజిహెచ్‌లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోతే తనకు గౌరవం కాదన్నారు. రోగుల వార్డుల్లో ఫ్యాన్ల రిపేర్ల పట్ల కూడా అలసత్వం వహించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని ఆ దిశగా యువత కూడా ముందుకు రావాలని అలాగైతేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల సహకారంతో రాబోయే ఆరు నెలల్లో జిజిహెచ్‌లో మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్క రోజులోనే అద్భుతాలు సృష్టిస్తానని చెప్పలేనని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వైద్య రంగంలో మెరుగైన సౌకర్యాల కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే నెల్లూరు జిజిహెచ్‌లో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని అలా ఉండడం దారుణం అన్నారు. దాతల సహకారంతో హాస్పటల్ మొత్తానికి ప్రత్యేక వాటర్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. రోగుల బంధువుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారు వేచి ఉండేందుకు ప్రత్యేక భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్లో డాక్టర్‌గా పిహెచ్డి చేస్తున్న మల్లెల శ్రీహరి సూచన మేరకు నన్ను ప్రశ్నించవచ్చు కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ బెన్హర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ధారా మల్లి, మొగరాల సురేష్, అబిదా సుల్తానా, బోడె బ్రహ్మానంద రెడ్డి, అన్ని విభాగాల హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.

# వాడిగా వేడిగా బుచ్చి కౌన్సిల్ సమావేశం

19 అజెండాలు ఏకగ్రీవం





**బుచ్చి మే 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ సమావేశం శనివారం వాడిగా వేడిగా జరిగింది. మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అద్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 19 అ జెండాలను కమీషనర్ చిన్నబాబు తెలియజేశారు. కమీషనర్ పలు అంశాలను సభ దృష్టికి తీసుకొని వచ్చారు. పలువార్డుల విషయంపై వైసిపి కౌన్సిర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి కౌన్సిలర్లను చిన్న చూపు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం నాయకులను వార్డులలో పిలిపించి పోటోలు తీసుకొని వర్కులు చేస్తున్నట్లు పోటోలకు పోజులు ఇస్తే మేము కౌన్సిలర్లు గా ఎందుకని కౌన్సిలర్ షేక్.షాహుల్ ప్రశ్నించారు. పలువార్డులలో త్రాగునీరు కలుషితంగా వస్తున్నాయని తెలియజేయడంతో వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 20 వార్డులను 28 వార్డులుగా విభజించినట్లు తెలిపారు.సభలో 19 అజెండాలను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు. సభలో సభ్యులు సూచించిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. చివరగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిఫల్ అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఆకతాయిల అరాచకాలు

- భయం గుప్పిట్లో జేమ్స్ గార్డెన్, వెంకట్రాంపురం నివాసితులు
- రైల్వే ట్రాక్ సమీపంలో మందుబాబుల హల్చల్



**నెల్లూరు క్రైం, మే 30, ప్రభాతవార్త** నగరంలోని 45వ డివిజన్ పరిధిలో గల జేమ్స్ గార్డెన్, వెంకట్రాంపురం పరిసర ప్రాంతాలు ప్రస్తుతం భయాందోళనలకు నిలయాలుగా మారాయి. రైల్వే ట్రాక్ తూర్పు వైపున గల ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జోరందుకున్నాయి. ఒకపక్క రైల్వే ట్రాక్ వెంబడి రక్షణ గోడ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, స్థానికంగా ఉన్న లూప్‌హోల్స్ ఆధారంగా మందు బాబులు, గంజాయి బ్యాచ్‌లు ఈ ప్రాంతాన్ని తమకు అనుకూలమైన అడ్డాలుగా మార్చుకున్నాయి. సాయంత్రం ఆరు గంటలు దాటిందంటే చాలు.. ఈ ప్రాంతంలో సామాన్య ప్రజలు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు నడవాలంటేనే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీధి దీపాలు లేకపోవడం, సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఆకతాయిలు చీకటిని ఆసరాగా చేసుకుని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. గంజాయి మత్తులో తూగుతూ, మద్యం సేవిస్తూ వెళ్లేవారినల్లా వేధిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. స్థానికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇప్పటికి ఎన్నోసార్లు నగర మున్సిపల్ కమిషనర్‌కు, సంబంధిత అధికారులకు, అలాగే ప్రజా ప్రతినిధులకు సైతం రాతపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు. అయినా సరే, ఫలితం మాత్రం శూన్యం గానే మిగిలిపోయిందని వాపోతున్నారు. ప్రజాసమస్యల పట్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉన్న నిర్లక్ష్యానికి ఈ ప్రాంత దుస్థితే నిదర్శనమని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు వేయించుకుని గెలిచిన నాయకులు, ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**స్థానికుల విన్నపాలు..** జేమ్స్ గార్డెన్ వెంకట్రాంపురం ఏరియాలో ఎక్కడైతే ఆక్రమణలు జరుగుతున్నాయో పరిశీలించి వాటిని నియంత్రించాలని, ఖాళీ స్థలం ఉందో, అక్కడ తక్షణమే శాశ్వత రోడ్డును నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చీకటిని పారదోలేందుకు తక్షణమే నూతన విద్యుత్ స్తంభాలను వేసి, హైపవర్ వీధి దీపాలను అమర్చాలని కోరుతున్నారు. రాత్రి వేళల్లో గంజాయి, మద్యం బ్యాచ్‌ల ఆటకట్టించడానికి స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి, పెట్రోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**మంత్రి నారాయణ స్పందిస్తేనే ఫలితం..** స్థానిక ఎమ్మెల్యే కూడా ఆయన మంత్రి పొంగూరు నారాయణ ఇప్పటికైనా స్పందించి, నెల్లూరు నగర మున్సిపల్ అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి తగు ఆదేశాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగి ప్రాణ నష్టం లేదా మహిళల మానప్రాణాలకు భంగం వాటిల్లక ముందే... అధికారులు నిద్ర మత్తు వదిలి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న జేమ్స్ గార్డెన్ నివాసితుల మొరను అధికార యంత్రాంగం ఆలకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కోట ఎంపిపి పదవి దక్కించుకోవడంపై తెదేపా పక్కా వ్యూహం

- నల్లపరెడ్డి నివాసంలో ఎమ్మెల్యే అనుచరులతో రహస్య మంతనాలు ?

**కోట,మే 30 ప్రభాతవార్త** కోట మండలాధ్యక్ష పదవిని ఏలాగైన దక్కించుకోవాలని తెలుగుదేశం పార్టీ వ్యూహం రచిస్తునట్లు తెలుస్తుంది. ఆమేరకు శనివారం కోటలోని నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి నివాసంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కోట మండల తెదేపా నాయకులతో రహస్య మంతనాలు జరినట్లు తెలుస్తుంది.కోట మండలాధ్యక్ష పదవికి ఎన్నిక జూన్ 4 న స్దానిక మండల పరిషత్ కార్యాలయాలంలో జరుగునుంది. కోట మండలాధ్యక్షరాలుగా పని చేస్తున్న దాసరి అంజమ్మ మృతి చెందారు. దీంతో తాత్కాలిక అధ్యక్షురాలగా గూడలి ఎంపిటిసి సభ్యురాలు వేమారెడ్డి సౌజన్యరెడ్డి పనిచేస్తు వస్తున్నారు. ఈక్రమంలో మండలాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే మొత్తంగా కోట మండలంలో 16 ఎంపిటిసీల సభ్యులుగా ఉండగా వైసిపి 11 మంది తెదేపా ముగ్గరు ఇద్దరు వైసిపి ఎంపిటిసీలు మృతి చెందారు. 2024 ఎన్నికలకు ముందు చిల్లకూరు దశరాధరామిరెడ్డి తెదేపాలో చేరిపోయ్యారు. ఆయన అనుచరులుగా ఉంటున్న వంజివాక ఎంపిటిసి వైకాపా భిపారంతో గెలిచి శశి కూడా ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే క్రమంలో కోట బిట్ 2 ఎంపిటిసి మోబిన్‌బాష కూడా వైకాపాలో ఉంటూ తెదేపాలో చేరిపోయారు.ప్రస్తుతం తెదేపాకు 5 మంది ఎంపిటిసీలు ఉన్నారు. ఇక ఎంపిపి పదవి కాలం మూడు నెలలు ఉండగా ఆపదవిని దక్కించుకోవాలని తెదేపా పక్కా వ్యూహంతో అడుగులు వేస్తుంది.కానీ వైకాపాకు సంఖ్య బలం 9 మంది ఉన్నారు. అయినా వైకాపాలో నాయకులు ఎక్కాడు భయం వెంటాడుతున్నట్లు తెలుస్తుంది. తెదేపా అవసరం అయితే వైకాపా ఎంపిటిసీలకు ప్రలోభలు పెట్టి తమ వైపుకు తిప్పుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. కానీ వైకాపా నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, కోడవలూరు ధనంజయరెడ్డి, పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిలు కూడా రంగంలోకి దిగి తమకు మెజార్టీ ఉన్న ఎందుకూ వదులుకోవాలా అనే కోణంలో వారు కూడా రాజకీయ వ్యూహలు పన్నుతున్నారు. కొక్కుపాడు ఎంపిటిసి సభ్యురాలు వేంబేటి హిమబిందు ఎం.ఎ.బిఇడి చదువుకున్న విద్యావంతురాలు ఆమె కు వైకాపా తరుపున ఎంపిపి పదవి దక్కేలా వైకాపా నాయకులు యురటపల్లి మధుసూదన్‌రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఎందుకంటే హిమ బిందును రెండు సార్లు ఎంపిటిసిగా మధుసూదన్‌రెడ్డి గెలిపించుకున్నారు.తెదేపా అర్ధ అంగ బలం ఉపయోగిస్తే వైకాపా ఎంపిటిసీలు ప్రలోభాలకు లొంగిపోతే వంజివాక ఎంపిటిసి విద్యావంతురాలు శశి ఎంపిపి పదవి అందుకోవచ్చును ? అని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నారు. ఇరువురి మహిళామణుల్లో ఎవరికి ఎంపిపి పదవి వరిస్తుందో జూన్ 4 వరకు వేచి చూడాలి మరి. రాష్ట్ర వ్యాప్తంగా కోట మండలాధ్యక్ష పదవి పై రాజకీయ చర్చనడస్తోంది. దీంతో ఈ ఎన్నిక స్థానిక శాసన సభ్యులు పాశం సునిల్‌కుమార్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మరి వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి ముందు సభ్యులు మెజారీటి ఉన్న జరగరానిది జరిగితే వైకాపా నాయకులుకు అవమానం భారం మోయక తప్పదు?

## జీవనోపాదులను పెంపొందించుకొని ఆదాయాలను పెంచుకోండి

- డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి



**నెల్లూరు కలెక్టరేట్, మే 30, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నెల్లూరు జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశం శనివారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశం డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి నాగరాజా కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 37 మండల సమాఖ్య అధ్యక్షులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఏ మాట్లాడుతూ సంఘ సభ్యులు అందరూ ఏసిఎల్‌పి జరుగుతున్న విదానంపై అందరూ అవగాహన కల్గివుండాలని, ఉన్నతిలో అమలు అవుతున్న పిఎంఅజయ్ - ట్రికార్ వంటి మొదలగు పథకాలు గురించి సభ్యులు తెలుసుకొని అభివృద్ధి చందాలని తెలిపారు. సభ్యులు తీసుకున్న ప్రతి లోనును జీవనోపాదికి ఉపయోగించాలని ఆధాయ అభివృద్ధి కార్యకార్యక్రమాలకు ఉపయోగించాలని సభ్యులకు సూచించారు. ఉన్నతి రుణాలను సక్రమంగా చెల్లింపు చేస్తే వడ్డీ ఉండదని సక్రమంగా చెల్లింపు చేయకపోతే వడ్డీతో సహా చెల్లింపు చేయవలసి ఉంటుందని సభ్యులకు అవగాహన కల్పించారు. జిల్లాలోని కొంతమంది సభ్యులు జీవనోపాదులను పెంపొందించుకొని వారి ఆదాయంను పెంచుకున్నారని అదేవిధంగా అందరూ సభ్యులు సక్రమమైన జీవనోపాదులను ఎంపిక చేసుకొని ఆలోచన విధానం మార్చుకొని ముందుకు వెళ్లాలని సభ్యులకు అవగాహన కల్పించారు.

## మహిళల భద్రతకు ఆపరేషన్ దండాయన

- నేరస్థులకు త్వరిత శిక్షలే లక్ష్యం
- ఎస్పీ డా. అజిత వేజెండ్ల




**నెల్లూరు క్రైమ్, మే 30, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖ మహిళలు, బాలికలపై జరిగే నేరాలను అరికట్టి బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆపరేషన్ దండాయన కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసు అధికారుల సమక్షంలో ఆపరేషన్ దండాయన పోస్టర్లను ఎస్పీ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలపై జరిగే అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గృహహింస, పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి కేసులో 60 రోజులలోపు ఛార్జిషీట్ దాఖలు చేసి స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా విచారణ వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని, బాధితులకు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ సేవలు అందించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పునరావృత నేరస్థులపై జియో ట్యాగింగ్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్, సెక్సువల్ అఫెండర్ షీట్ల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లలో మహిళలపై నేరాలు, పోక్సో కేసులకు సంబంధించి 43 కేసుల్లో శిక్షలు ఖరారుకాగా, 10 కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్షలు విధించబడినట్లు తెలిపారు. గత ఏడాదిలో నమోదైన 159 కేసుల్లో 193 మంది నిందితులను అరెస్ట్ చేయగా, వారిలో 72 మందిపై సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరిచి పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రత, నేరాల నియంత్రణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య, టౌన్ ఏఎస్‌పి దీక్ష తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి ద్వారా పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



**కావలి, మే 30 ప్రభాతవార్త :** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలకు సిఎం సహాయనిధి ద్వారా ష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతల మీదుగా 35వ విడతలో 48మంది లబ్దిదారులకు రూ.35,37,408 లు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజాసంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఇప్పటి వరకు కావలి నియోజకవర్గంలో 1,188మంది లబ్దిదారులకు రూ.9,66,47,935 సిఎం సహాయనిధి అందజేయడం జరిగిందన్నారు. ఇటీవల నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి కీలక తీర్మాణాలు ఆమోదించారని తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహానాడును విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. సిఎం సహాయనిధి కోసం అడిగిన వెంటనే స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ సోమశిల చైర్మెన్ కండ్లకుంట మధుబాబునాయుడు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులకు కేటాయించిన మేయర్ స్థానం విషయం లో కుటిల రాజకీయాలు



**నెల్లూరు కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ మీడియా సమావేశం రాష్ట్రం లో అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరపాలక సంస్థ నెల్లూరు, 50 సంవత్సరాల తర్వాత ఈ మేయర్ స్థానం గిరిజనులకు రావడం జరిగిందని గతం లో జరిగిన పరిణామాల నేపత్యం లో దాదాపు మూడు నెలల సమయం గిరిజనులకు దక్కకుండా పోయిందని, ఎట్టకేలకు అనేక పరిణామాల నేపథ్యం లో తప్పక ఆ స్థానం లో గిరిజనులకు చెందిన వారిని కూర్చోబెట్టారని మాజీ మేయర్ భర్త జయవర్ధన్ వివరించారు. శనివారం మాజీ మేయర్ స్రవంతి ఇంట్లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మళ్ళి అదే కుటిల రాజకీయాలు చేస్తూ ముందుగానే నెల్లూరు నగరపాలక సంస్థ కార్యవర్గాన్ని రద్దు చేసి ఎన్నికలకు వెళ్ళాలి అనే ఆలోచన ప్రభుత్వ పెద్దలు చేస్తున్నట్టు నాకు ఉన్న సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. అటువంటి ఆలోచన ఉంటె వెంటనే విరమిచుకోవాలి అని ప్రభత్వ పెద్దలను కోరుతున్నానని తెలిపారు. గిరిజనుల హక్కులపై జరుగుతున్న దాడిగా మేము భావిస్తామని అన్నారు అటువంటి పరిస్థితి వస్తే రాజకీయపరమైన, న్యాయ పరమైన పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు

## ఘనంగా అరవ పార్వతయ్య జన్మదిన వేడుకలు



**గుడూరు, మే 30, ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కమిటీ సభ్యులు అరవ పార్వతయ్య జన్మదిన వేడుకలు గూడూరులో దళిత బహుజన నాయకులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేసుపాక పెంచ లయ్య, డివిజనల్ మానిటరింగ్ సభ్యులు మాణిక్యాల వెంకటేశ్వర్లు మాజీ జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు, దాసరి వెంకటేశ్వర్లు, ఆకుతోట సాయికుమార్, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మిజురు రమేష్, గాయం ప్రసాద్, దాసరి అశోక్, కర్లపూడి వెంకట రమణయ్య, దార్ల ఏడుకొండలు, శ్రీరామ్ శంకర్, మదన్, మిత్రా, సాతులూరి బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచినీరు అందించేందుకే ఆర్ఓ ప్లాంట్స్ పునరుద్ధరణ

**నెల్లూరు,మే30 ప్రభాతవార్త-విద్య :** పేదలకు నాణ్యమైన మంచినీరును అందించేదుకే ఆర్ఓ ప్లాంట్స్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వేదాంత పవర్ మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్ సంస్థప్రతినిధులు తెలిపారు. కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ఆర్ నిధులను వినియోగించి లింగవరం, వరగలి గ్రామాల్లోని ఆర్ఓ ప్లాంట్స్‌ను పునరుద్ధరించటం జరిగిందన్నారు. ఈ రెండు గ్రామాల్లోని సుమారు 1000మంది నిర్వాశితులకు ప్రయోజనం చేకూరుతుందని, ప్రతి ఆర్ఓ ప్లాంట్ ద్వారా సుమారు 100 కుటుంబాలకు మంచినీరు అందించటం జరుగుతుందన్నారు. గతంలో ఈ ప్లాంట్స్ పనిచేయక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తమ దృష్టికి ఈ సమస్య వచ్చిన వెంటనే వాటిని పునరుద్దరించి వాటి నిర్వహణను స్థానిక పంచాయితీలకు అప్పగించామన్నారు. నీరు , ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధి, వంటి రంగాల్లో సిఎస్ఆర్ నిధులద్వారా సేవా కార్యక్రమాలకు చేయటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన జూన్ 7 వరకు పొడిగింపు



**కోవూరు, మే30ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 31వ తేదితో ముగియనున్న జనగణన కార్యక్రమాన్ని జూన్ 7వ తేది వరకు పొడిగించడం జరిగిందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన ఏఎస్‌వో రామ్మూర్తితో జనగణనపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో డోర్‌లాక్ ఉన్న గృహాలు కేవలం 5 ఉన్నాయని, వారు కూడా ఈ పొడిగించిన జనగణన తేదిగా గుర్తుంచుకుని ఈ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. మండలంలో ఎవరి ఇంటికైనా ఎన్యుమరేటర్లు రాకపోయినా వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్‌కు గానీ, లేదా తమ దృష్టికి గానీ తీసుకువస్తే జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు పొడిగించిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైభవంగా పల్లకి సేవ





**కోవూరు, మే30ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా పరాంకుశం శ్రీకాంతాచార్యులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు రాఘవాచార్యులు,నాగరాజుస్వామి, సుబ్బయ్య స్వామి, శ్రీనివాసులు స్వామి, నందకిషోర్ స్వామి, కృష్ణమాచార్యులు ,ఫణీంద్రస్వామి, ఆలయ పున:నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, మాజీ చైర్మన్ పోలు దాసు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## కోవూరుకు చేరుకున్న ఎస్ఐఆర్ మెటీరియల్స్


**– ఈ నెల 15 నుంచి బీఎల్‌వోల సర్వే**






**కోవూరు, మే30ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జూన్ 15వ తేది నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి బీఎల్‌వోలకు అవసరమైన సామాన్లు శనివారం కోవూరు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నాయి. బీఎల్‌వోలు చేపట్టనున్న రీ సర్వేలో వారికి ఉపయోగపడే పెన్ను, పెన్సిల్, ఎరేజర్, స్టాబులర్ నోట్‌బుక్స్‌తో పాటు ఈ సారి ఎలక్షన్ కమిషన్ గొడుగు, వాటర్ బాటిళ్లు, టోపీలు కూడా పంపడం జరిగింది. వీటిని వీఆర్‌ఏలు ఎలక్షన్ కమిషన్ పంపిన ప్రత్యేక సంచుల్లో వచ్చిన సామానులను సర్ది ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ సుబ్బయ్య మాట్లాడుతూ జూన్ 5వ తేది నుంచి బీఎల్‌వోలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతు ందన్నారు. దీనికి సంబంధించి వచ్చిన మెటీరియల్స్‌ను కార్యాలయంలో భద్రపరిచి బీఎల్‌వోలకు అందజేయడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే30ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులకు అవసరమైన బోధనను మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్ష ణలో ఇవ్వడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆమె విద్యాశాఖ నుంచి వచ్చిన పుస్తకాలను సక్రమైన పద్దతిలో ఏర్పాటు చేసేలా సీఆర్ఎంటీ సహకారంతో చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రెండు విడతలుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు వచ్చాయని, వాటిని క్రమపద్దతిలో ఏర్పాటు చేసి జూన్ మొదటి వారం నుంచి సంబంధిత పాఠశాలలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం క్రీఢ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేటుగా దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో పరీక్షా ఫలితాలు వచ్చాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎంఇఓ-1 గా నవీన్ బాధ్యతలు స్వీకరణ



**కలువాయి మే 30ప్రభాతవార్త :** కలువాయి మండల విద్యాశాఖ అధికారి-1 గా పూర్తి అదనపు భాధ్యతలతో పి నీవన్‌కుమార్‌బాధ్యతలు స్వీకరించారు. కోవూరులోని జి.బి ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్లం విషయ సహాయకులుగాపనిచేస్తున్న నీవన్ మండల ఎంఇఓగా నియమితులైయ్యారు. బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కు మాన్‌ను మండల విద్యాశాఖాధికారి-2 సద్దా జనార్దన్‌రెడ్డి క్లష్టర్ రిజర్వర్ మొబైల్ టీచర్స్ ఆఫీస/ సిబ్బంది,పిటిఐ. సహిత విద్యా ఉపాధ్యాలు,మండల యుటిఎఫ్ శాఖ బాధ్యలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.

## తహసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు




**అనంతసాగరం,మే30,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరం నూతన తహసిల్దార్ వీర వసంతరావును శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కత్తి పెంచలయ్య, బొర్రా బాబు లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తహసిల్దార్ వీర వసంతరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 1న శ్రీ సాయి దర్బార్ 21 వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు,మే30 ప్రభాతవార్త విద్య :** జూన్ 1వ తేదీ తమ ఆలయ 21 వార్షికోత్సవ వేడకలను కన్నుల పండుగలా నిర్వహించనున్నామని శ్రీ సాయి దర్బాదర్ అద్దాల మందిరం ఆలయ నిర్వాహకులు, సాయి భిక్షువు మధు సాయి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక బాలాజీనగర్ చివర పద్మావతి నగర్‌లోని అద్దాల సాయి బాబా మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జూన్ 1వ తేదీన ఆలయంలో శ్రీదేవీభూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని విశేషంగా చేపట్టనున్నామన్నారు. ఇందులో భాగంగా విశేష పుష్పాలంకరణ, ముత్యాల తలంబ్రాలు, వేద మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాలు, అన్నమయ్య సంకీర్తనలు, పండరీ భజనలు కోలాటాలతో స్వామివారి కళ్యాణాన్ని రమణీయంగా చేయనున్నామన్నారు. ఈ కళ్యాణోత్సవాన్నికి విచ్చేయనున్న భక్తులకు అందరికి స్వామి కళ్యాణ తలంబ్రాలు, ముత్యాలు ప్రసాదంగా ఇవ్వటం జరుగుతుందని, అలాగే అందరికి బోజన వితరణ గావించనున్నామన్నారు. ఈ వేడుకల్లో అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల సువార్తమ్మ జ్ఞాపకార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మే 30 ప్రభాతవార్త :** రెవ డాక్టర్ యేసుబాబు సతీమణి ఆకుల సువార్తమ్మ ద్వితీయ జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమం కావలి కచ్చేరిమిట్టలోని వారి నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని ఆకుల సువార్తమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సువార్తమ్మ కుటుంబం విలువలకు,ఆద్యాత్మిక సేవలకు ప్రతీకగా నిలిచిందన్నారు.ఆమె చూపిన ప్రేమ, సేవాభావం, మానవతా దృక్పదం కుటుంబసభ్యులకు మాత్రమే కాకుండా పరిచయస్తులకు కూడా ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. సువార్తమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సువార్తమ్మ కుమారుడు హ్యాపీ, క్రైస్తవ మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు విద్యాదాత డిఆర్

**కావలి, మే 30 ప్రభాతవార్త :** విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ స్వర్గీయ దొడ్ల రామ చంద్రారెడ్డి గొప్ప దార్శనికుడు విద్యాదాత అని డిఆర్ సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి తెలిపారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని కార్యాలయంలో శనివారం డాక్టర్ డిఆం పేరుమీద 60మంది వృద్దులకు 70వేలు విలువ చేసే 10కిలోల బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేయ డం జరిగింది. ఈసందర్భంగా కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డిఆర్ చదువుకు మంచిన ఆస్థి లేదని పేదరికం నిర్మూళనకు కళాశాలు స్థాపించారని నైతిక విలువలకు మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం, లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాదాత అని కొనియాడారు. ఆయన ఆశయాలు, కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృద్దులను ఆడుకుంటున్న దొడ్ల విజయ కుమార్‌రెడ్డి, విట్స్ కళాశాల ఛైర్మెన్ దొడ్ల విద్యాదరకుమార్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వృద్దులకు కీ.శే.మస్తాన్ సంవత్సరీకంకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నల్లూరు రామక్రిష్ణ, సతీష్‌సింగ్, విట్స్ ఏఓ కారంశెట్టి రామక్రిష్ణ సయ్యద్ అన్వర్, జొన్నా సుకుమార్‌బాబు, రావినూతల రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్లకు ఉచిత కోచింగ్

**కావలి, మే 30 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు వెలువరించిన రివ్యూ తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల సర్వీసు కన్నా ఎక్కువ ఉన్న ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు టీచర్ ఎలిజిబిలిటి టెస్టు(టిఈటి)కి అర్హత ఖచ్చితంగా సాధించాలి అనే నేపథ్యంలో ఏపిలో ప్రతి ఉపాధ్యాయులు టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ రాయాలి కావున ఉపాధ్యాయ కోచింగ్ సెటర్‌లో రాష్ట్రస్థాయి అగ్రగామి సంస్థ అయిన కావలి జనతా పేట నార్త్‌లోని మెథడ్స్ కోచింగ్ సెంటర్ అనేక వేల మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన అనుభవంతో ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఐ శ్రీలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కూడా టెట్ నిర్వహించగా ఎక్కువ మంది ఉపాధ్యాయుల ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. జూన్ 1నుంచి ఉచిత తరగతులు నిర్వహించడంజ రుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని కోరారు. ఏవైనా సందేశాలు ఉన్న 9247446194నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## దివ్యాంగుల కాలనీలో అక్రమ కట్టడాలను తొలగించాలి



**కావలి, మే 30 ప్రభాతవార్త :** ముసునూరు దివ్యాంగుల కాలనీలో అక్రమ కట్టడాలను తొలగించి దివ్యాంగులకు అండగా నిలవాలని ముసనూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిబావంతుల రాష్ట్ర ఉపాధ్య క్షులు మండవ వెంక్రటావు మున్సిపల్ అధికారు లను కోరారు. అక్రమ కట్టడాలను తొలగించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం దివ్యా ంగులతో కలసి ఆయన రిలే నిరాహారదీక్ష:ను చేపట్టడంజరిగింది. ఈ సందర్భంగా మండవ వెంకట్రావు మాట్లాడుతూ దివ్యాంగుల కాలనీ కబ్జాలకు గురై బయట వారు ఆక్రమించుకోవడమే కాకుండా పార్కుస్థలాన్ని కూడా ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిపై పలుమార్లు అధికారుల దృషిటకి తీసుకువచ్చినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఆక్రమణదారులను అడిగితే దౌర్జన్యాలకు దిగుతున్నారని పేర్కొన్నారు. టిడిపి నేతలమై ఉండి కూడా మాసమస్యలు పరిష్కారం కోసం అధికారులు చుట్టూ తిరగడమే కాకుండా నిరాహరదీక్షలు చేపట్టడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా దివ్యాంగుల కాలనీపై అధికారులు దృష్టి పెట్టి అక్కడి అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు. లేనిపక్షంలోనిరాహరదీక్షలు చేపడుతామని హెచ్చరించారు. దివ్యాంగుల నాయకులు షేక్ మహబూబ్‌బాషా, తల్లిబోయిన శ్రీనివాసులు, శ్రీనివాస శైలేష్, ఎస్‌కె.బాష, కరేటి పద్మావతి, కృపమ్మ, అమరావతి తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మే30ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండింగ్ ఇంజనీరు జి. విజయ భాస్కర్ నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణ పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా పనులు పొందిన కాంట్రాక్టర్ తగు చొరవ తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ లేదన్నారు.

**– రూ.11 కోట్ల ప్రతిపాదనలు** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పెన్నానది నుంచి కోవూరు మండలానికి సురక్షిత నీరు ప్రజలకు ఇచ్చేందుకు గానూ రూ. 11 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అవి మంజూరైతే కోవూరు మండల ప్రజానీకానికి సురక్షిత పెన్నానీరు వస్తుందన్నారు. అదేవిధంగా కోవూరులోని బీసీ బాలికల వసతి గృహంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, జూన్ మొదటి వారంలో సంబంధిత సంక్షేమాధికారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఈ శ్రీనివాసులు, ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి ఆర్డబ్ల్యూఎస్ఈ ఈ రెడ్డప్ప





**కోవూరు మే 30 ప్రభాతవార్త :** ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని ఈ రెడ్డప్ప తెలిపారు కోవూరులోని బీసీ బాలికల వసతి గృహ సముదా యంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చేపట్టే ప్రతి పని ప్రభుత్వంనిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు అదేవిధంగా వీటిని నిర్మాణానికి వాడే వస్తువులు కూడా నిర్దేశించిన నియమ నిబంధనకు లోబడి ఉండాలన్నారు ఏ విధంగా ప్రస్తుతంసాగుతున్న పనులు ఉద్దేశించిన గడువు లాగా పూర్తి చేసేలా సంబంధిత కాంట్రాక్టర్ తగు చొరవ తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా ఆయన నిర్మాణానికి వాడే టైల్స్‌ను మరుగుదొడ్లలో వాడే పైపులను కూడా ఆయన నిషిత పరిశీలన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ ఎఇ జగదీష్ తదితరులు ఉన్నారు.

## .పోలీసు సేవలు అమూల్యమైనవి



**నెల్లూరు క్రైమ్, మే 30, ప్రభాతవార్త :** పోలీసు వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని అది క్రమశిక్షణ, అంకితభావం, ధైర్యసాహసాలతో కూడిన గొప్ప ప్రజాసేవ అని ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల, పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించి శనివారం పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన సిబ్బందిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పూలమాలలు, దుశాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తమ సుదీర్ఘ సేవా కాలంలో నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించి, ప్రజా భద్రతకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు ఆదర్శప్రాయులని కొనియాడారు. రాత్రింబవళ్లు విధుల్లో ఉంటూ కుటుంబాలకు దూరంగా గడిపిన సిబ్బంది, ఇకపై తమ శేష జీవితాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన వారిలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. సత్యనారాయణ, ఎస్సైలు ఎస్‌కే. ఖాదర్ బాషా, ఎస్‌కే. సుల్తాన్ బాషా, ఎం. రాజేశ్వరరావు, ఏఆర్ఎస్సై సి. శ్రీనివాసరావు, జి. శ్రీనివాసులు (సీనియర్ అసిస్టెంట్) ఈ. శ్రీనివాసులు (పోలీస్ కానిస్టేబుల్)లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) సి.హెచ్. సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు, ఎస్బీ డీఎస్పీ ధీరజ్, ఏఓ చంద్రమోళి పాల్గొన్నారు. అలాగే ఏఆర్ (అడ్మిన్) ఆర్ఐ హరిబాబు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రం




**గూడూరు, మే 30, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మా, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం గూడూరు శాఖ కో ఆర్డినేటర్ లలిత మాట్లాడుతూ ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కావడంతో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్న సూచనలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రమవుతాయన్నారు. ముఖ్యంగా యువకులు తమ తండ్రులు, సినిమాలలో హీరోలు సిగరెట్, బీడీ, చుట్ట, హాన్స్ వంటివి తీసుకోవడం చూసి అదొక ఫ్యాషన్‌గా భావించి అలవాటు చేసుకుంటున్నారని అన్నారు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధూమపానం, మద్యం సేవించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మద్యపానం ఆపివేయాలనుకునే వారికి కాళహస్తి, నెల్లూరు ఆస్పత్రులల్లో టొబాకో సెషన్ సెంటర్లలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నుండి సాధుపేట సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లను దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు



**ఆత్మకూరు,మే30,ప్రభాతవార్త:** ఆత్మకూరు సర్కిల్ పరిధిలో మొత్తం 19ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి దొంగతనంకు పాల్పడిన నలుగురు దొంగల ముఠాను ఆత్మకూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ దొంగతనం గురించి ఆత్మకూరు సిఐ గంగాధర్ మాట్లాడుతూ ఆత్మకూరు సమీపంలో అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి చోరీకి పాల్పడుతున్న ఈ నలుగురిని పట్టుకున్నామని వీరు గతంలో ఆరు మండలాల్లో దొంగతనాలకు పాల్పడి 19ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ19ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలో 2.43లక్షలు కాగా 2.31 లక్షలు సొత్తును పోలీసులు రికవరీ చేశామన్నారు.దొంగలను పట్టుకోవడానికి సహకరించిన పోలీసులకు ఎస్పీ ప్రశంసలు ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐ జంపాని కుమార్, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగం.. పఠనం.. ఆటలతో విద్యార్థులకు శిక్షణ




**కొడవలూరు, మే 30 ప్రభాతవార్త:** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం కొడవలూరు గ్రంథాలయంలో విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి యోగా నిర్వహించారు. లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక పఠనంలో భాగంగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలను చదివించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులతో నీతి కథలు చెప్పించారు.అనంతరం చెస్, క్యారమ్స్, స్నేక్ అండ్ లాడర్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. శిబిరానికి హాజరైన విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.సోమవారం నుంచి వివిధ పోటీలు నిర్వహించి, శిబిరం ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా శిబిరానికి హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వచ్ఛరదం ద్వారా పొడి చెత్త సేకరణ.


**కలిగిరి,మే30, ప్రభాతవార్త;** ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథం ద్వారా కలిగిరి మండలంలోని 23 పంచాయితీలలోని గ్రామాలలో పొడిచెత్త సేకరించే కార్యక్రమం జూన్1నుండి జూన్30 వరకుచేపడుతున్నట్లు కలిగిరి మండల యంపిడిఓ ప్రత్యూష ఒప్రకటనలో తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్వచ్ఛ రథం పర్యటిస్తుందన్నారు. ప్రతి పంచాయితీకి ఈ స్వచ్ఛ రథం వచ్చినప్పుడు గ్రామంలోని ప్రతిఇంటిలో ఉన్న పొడి చెత్తను స్వచ్ఛరథం వారికి అందజేయాలన్నారు.తద్వారా వారు మీరిచ్చిన పొడి చెత్తకు బదులుగా వంటకు సరి పోయే సామాన్లు కానీ, లేదా రొక్కం కానీ ఇస్తారన్నారు. ప్రతి పంచాతీలోకి ఈ రథం వస్తుందన్నారు. ప్రతి బుదవారం,గురువారం రోజులలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు,కంమ్యూనిటీ సెంటర్లు,పంక్షన్ హాల్స్ తదితర చోట్ల పర్యటిస్తుందన్నారు.కనుక ప్రజా ప్రతినిదులు,అధికారులు ఈ స్వచ్ఛ రథంకి సహకరించాలని స్వచ్ఛ రథం వచ్చే రోజు ముందుగా గ్రామాలలో టాంటాం వేయించాలన్నారు.

## జనన గణన ఇంటింటా సర్వే కార్యక్రమం



**కలిగిరి,మే30, ప్రభాతవార్త;** ప్రభుత్వం చేపట్టిన జననగణన కార్యక్రమంపై అధికారులు కసరత్తు చేపట్టారు. ఇందులో బాగంగా పైఅధికారుల ఆదేశాల మేరకుశనివారం ఉదయం 7గంటలనుండే ఎన్యేమరేటర్లు గ్రామాలలోని ఇంటిటింకీ వెళ్లి కుటుంబ సభ్యుల వివ రాలతోపాటు వారి జీవన విదానం గృహంలో ఉన్నఆదునీకరణ వస్తువుల తోపాటు,విలాసవస్తువులు వారి కుటుంబ పరిసితులు కుటుంబ సబ్యులు వివరాలు పూర్తి స్తాయిలో32 రకాల విషయాలను కుటుంబసబ్యులను అడిగి తెలుసుకున్నారు.అంతేగాక కుటుంబసబ్యులతో నేర్పుతో మాట్లాడుతూ వివరాలను సెల్‌పోనుల్లో పొందుపరిచారు.

## కలిగిరి తాసిల్దారు కార్యాలయంలో ఎలుకల మందు తిని రైతు ఆత్మహత్యాయత్నం





**కలిగిరి,మే30,ప్రభాతవార్త ;** కలిగిరి తాసిల్దారు కార్యాలయంలో ఓరైతు తమపొలానికి దారి విషయంలో అధికారులు న్యాయం చేయడం లేదంటూ కార్యాలయంలోనే ఎలుకల మందుతిని ఆత్యహత్యాయత్నం చేసుకున్న సంఘటన కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కలిగిరి పంచాయితీలోని జిర్రావారి పాలెంకు చెందిన జిర్రా శేఖర్‌రెడ్డికి వారి బందువులకు మద్యన దారి విషయంలో గత కొంతకాలంగా గొడవలు జరుగుతు న్నాయన్నారు.దీనితోక్రిష్ణారెడ్డి మండల తాసిల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తనకు న్యాయం జరగడం లేదన్నారు. దీనితో మనస్తాపం చెందిన బాదితుడు ఎప్పటిలాగా నేశనివారం మండల తాసిత్దారు కార్యాలయానికి వచ్చి దారివిషయంలో తమకు న్యాయం జరగడంలేదని తాసిల్దారుతో తాసిల్దారుతో కొద్దిసేపు గొడవ పడ్డాడనిఅనంతరం తనతో తెచ్చుకున్న ఎలుకల మందు తినడంతో అక్కడున్న సిబ్బంది, పోలీసుల సహాయంతో 108ద్వారా విజమూరు, మెరుగైనవైద్యంకోసం ఆత్మకూరు తరలించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసినట్లు యస్ఐ ఉమాశంకర్ తెలిపారు. ఇదేవిషయమై మండల తాసిల్దారును వివరణకోరగా బాదితునికుటుంబ సబ్యులమద్యన దారి తాగాదా ఉందన్నారు. బాదితుడు శేఖర్‌రెడ్డి ఇదేవిషయమై తనవద్దకు అనేక పర్యాయాలు వచ్చిన మాట వాస్తవమే నన్నారు.అయితే దారి విషయం కోర్టులో ఉన్నదున కొంత కాలం ఆగితే చూద్దామనన్నానని , దానితో ఈ అగాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు.రైతు మందుతాగిన వెంటనే పోలీసులకు తెలియజేయడమే కాకుండా 108ద్వారా వైద్యశాలకు తరలించడం జరిగిందని మండల తాసిల్దారు మొలతాటి గిరీష్ తెలిపారు.

## లోయపడ్డ మిక్సర్ లారీ



**సీతారామపురం మే 30 ప్రభాతవార్త :** సీతారామపురం ,పోరుమామిళ్ళ జాతీయ రహదారి 167/ బి ఘాట్ రోడ్డు మార్గంలో సిమెంట్ మిక్సర్ ట్యాంకర్‌లారీ అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండి సీతారామపురం మండలం చిన్న నాగంపల్లి వద్దకు సిమెంట్ ట్యాంకర్ లారీ వస్తుండగా తెల్లవారు జామున అదుపు తప్పి ఘాట్ రోడ్డు వద్ద రక్షణ గోడను ఢీకొట్టి లోయలోకి దూసుకెళ్ళింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రాణాలతో తప్పించుకున్నాడు .ఈఘటనలో రెండు ఆవులు మృతి చెందాయి.

## పోలినాయుడు చెరువులో వ్యక్తి అనుమానాస్పద మృతి





**బుచ్చి మే 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పోలినాయుడు చెరువు గ్రామంలో దారుణం చోటు చేసుకుంది.గ్రామంలో పఠాన్ నాగూరు (48) అనే వ్యక్తి అతని ఇంటి వెనుక మృతి చెంది పడి వున్నాడు.మృతుడు వంటిపైన గాయాలు ఉండడంతో ఎవరైనా హత్య చేసి వుంటారని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాస రా వుసం ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీ సులు క్లూస్‌టీం,డాగ్‌స్క్వాడ్ ద్వారా ఆధారాలు స్వీకరి స్తున్నట్లు తెలిపారు. అనుమానస్పద మృతి వెనుక మిస్టరీని పోలీసులు చేదించనున్నారు. బుచ్చి రెడ్డిపాళెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెల్లమూరిని పరామర్శించిన బోగినేని కాశీరావు



**సీతారామపురం మే 30 ప్రభాతవార్త :** ఉదయగిరి మండలానికి చెందిన జనసేన మండల ప్రధాన కార్యదర్శి వెల్లమూరి శ్రీనివాసులు రెండు నెలల క్రితం జరిగిన ఒక యాక్సిడెంట్‌లో చేతికి తీవ్ర గాయాం అయి సర్జరి చేయడం జరిగింది.ఈ విష యం తెలుసుకున్న జనసేన నాసేవ కోసం నావంతు రాష్ట్ర కమిటి కోఆర్డినేటర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు బోగినేని కాశీరావు ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలోని శ్రీనివాసులు నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెల్లమూరి శ్రీనివాసులు త్వరగా కోలుకొని తన విధులను యధావిధిగా కొనసాగించాలని జనసేనపార్టీ అభివృద్ధికి పాటు పడాలని బోగినేని కాశీరావు కోరారు. అదే విధంగా శ్రీనివాసులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## టిడిపి సీనియర్ నేత బుజ్జినాయుడు మృతి మంత్రి ,కురుగొండ్ల సంతాపం



**కలువాయి మే 30 ప్రభాతవార్త :** కలువాయి మండలంలోని పర్లకొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లపనేని బుజ్జినాయుడు (72) మృతి చెందాడు. తిరుపతిలో మృతి చెందిన బుజ్జినాయుడ్ని స్వగ్రామమైన పర్లకొండకు తీసుకొని వచ్చారు .శనివారం నిర్వహించిన ఆయన అంత్యక్రి యలలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొని బుజ్జినాయుడుకి సంతాపం తెలిపారు. గతంలో ఎందరో శాసనసభ్యులకు రాజకీయంగా సేవలు అందించిన ఆయన దీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న బుజ్జి నాయుడు మృతిపై ఆపార్టీనాయకులు సంతాపం తెలియజేశారు.

## వసతిగృహాలలో దోమల మందు పిచికారి



**కలువాయి మే 30 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో కలువాయి వైద్యాధికారి డాక్టర్ విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి ఆదేశానుసాగరం ఎస్‌సి బాలుర,బాలికల వసతిగృ హాలలో దాచూరు ఎస్‌సి, బాలుర వసతి గృహాలలో గదులలో ,బాతురూంలలో,వంటగదులలో ఏసిఎం స్ప్రే చేశారు. ఈమందు 90 రోజులు వరకు దోమల నుండి రక్షణ కల్పిస్తుందని ముందస్తుగా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మీ తెలిపారు.ఈకార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ ఆంజ నేయవర్మ ,ఆరోగ్య విస్తరణాధికారి బాలకొండయ్య ,ప్రశాంత ్,రవిచంద్ర, రవీంద్రబాబు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్



**గూడూరు, మే 30, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని చవటపాలెంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు రూరల్ ఎస్ఐ తిరుపతయ్య మాట్లాడుతూ నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 230 ఇళ్లలో సోదాలు నిర్వహించామన్నారు. 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు అనుమానితులు, ఒక రౌడీ షీట్ హోల్డర్ ను విచారించాన్నారు. రహదారి భద్రత, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులు స్థానికులుకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంగపట్నం వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శిగా సిగినం సుబ్రహ్మణ్యం



**ఇందుకూరుపేట, మే 30, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల బలోపేతంలో భాగంగా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన సిగినం సుబ్రహ్మణ్యంను మండల పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శిగా నియమించారు. శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శి సిగినం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి, మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బి చెర్లోపల్లిలో విద్యార్థుల ప్రవేశాల నమోదు కార్యక్రమం



**పొదలకూరు, మే 30, ప్రభాతవార్త :** మండలంలోని బి చెర్లోపల్లి గ్రామంలో శనివారం బడి పిలుస్తోంది ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్ళి తల్లి దండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని వివరించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు వెళ్తు న్న విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఒప్పించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యా శాఖ అధికారిని కె.రేణుక, ఉపాధ్యాయులు సుబ్బారావు, సుధాకరరావు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ సేవలు అభినందనీయం



**నెల్లూరు వైద్యం, మే 30, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా సేవలందించి, ఇటీవల తిరుపతి కార్పొరేట్ ఆఫీస్‌కు బదిలీపై వెళ్లి పదవీ విరమణ పొందిన వి. విజయన్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. వి. విజయన్ సుమా రు 35 సంవత్సరాల పాటు విద్యుత్ శాఖలో వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించారన్నారు. నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యుత్ శాఖ డైరెక్టర్లు గురవయ్య, ఆయూబ్ ఖాన్ లు ముఖ్య అతిథులుగా హాజరై విజయన్‌ని ఘనంగా సన్మానించారు. అలాగే చీఫ్ జనరల్ మేనేజర్లు ఉమాపతి, రామచంద్రయ్యలు కార్పొరేట్ ఆఫీస్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని విజయన్ సేవలను కొనియాడుతూ వారికి ఘన వీడ్కోలు పలికారు.

## కుడితిపాలెం గ్రామానికి చెందిన సిగినం శ్రీనివాసులుకు కీలక పదవి

**- గ్రీవెన్స్ సెల్ మండల కార్యదర్శిగా నియామకం**

**- హర్షం వ్యక్తం చేసిన కుడితిపాలెం వైఎస్సార్‌సీపీ శ్రేణులు**



**ఇందుకూరుపేట, మే 30, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఇందుకూరుపేట మండలంలో వైస్సార్సీపీ అనుబంధ విభాగాల కమిటీల భర్తీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా కోవూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందుకూరుపేట మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో మండల వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల నియామకాలు చేపట్టారు. ఈ నియామకాల్లో భాగంగా ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ పార్టీ నాయకుడు సిగినం శ్రీనివాసులుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల గ్రీవెన్స్ సెల్ మండల కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కుడితిపాలెం గ్రామానికి ఈ కీలక పదవి దక్కడం పట్ల స్థానిక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అధిష్ఠానానికి, కుడితిపాలెం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో గ్రీవెన్స్ సెల్ మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు సిగినం శ్రీనివాసులు పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాపక్ష విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కుడితిపాలెం గ్రామాభివృద్ధితో పాటు, మండలంలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి, మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కుడితిపాలెం మాజీ సర్పంచ్ నాయుడు సురేష్, ప్రముఖ నాయకులు మెట్ట వెంకటరమణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సాంకేతికతపై రైతులకు పూర్తి అవగాహన కల్పించండి





**నెల్లూరు అగ్రికల్చర్, మే 30, ప్రభాతవార్త :** ప్రతి రైతు సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయాన్ని సులభతరం చేసుకుంటూ, నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పి. సత్యవాణి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు ఆకుతోట వద్దనున్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఖరీఫ్ - 2026 సీజన్లో చేపట్టాల్సిన వ్యవసాయ కార్యాచరణ, రైతులకు అందించాల్సిన విస్తరణ సేవలు, శాఖపరమైన కార్యక్రమాల అమలుపై జిల్లా స్థాయి శిక్షణ, సందర్శన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగు మందుల లభ్యత, రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయి విస్తరణ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, రైతులకు అందించే సాంకేతిక సలహాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ ఖరీఫ్ - 2026 లక్ష్యసాధనకు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలన్నారు. రైతుల అవసరాలు తీర్చడంలో అలసత్వం వహించకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఛాంపియన్ ఫార్మర్స్ ద్వారా వ్యయం తగ్గించి రైతుల ఆదాయం పెంపును నమూనాగా చూపి మిగతా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆత్మ పీడి శారద, డిపిడి ఉషారాణి, టిఆర్ఎస్ శాస్త్రవేత్తలు వినీత, మధు, ప్రసన్న రాజేష్, జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వెంగళరావు నగర్‌లో కార్డెన్ సెర్చ్

**- సరైన పత్రాలు లేని 8 వాహనాలు స్వాధీనం**



**నెల్లూరు క్రైమ్, మే 30, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ రజిత వేజెండ్ల ఆదేశాల మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళరావు నగర్‌లో పోలీసులు శనివారం విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. వేదాయపాలెం సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేదాయపాలెం ఎస్సై, 15 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 7 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను గుర్తించి స్వాధీనపరచుకొని పరిశీలనలో ఉంచారు. అలాగే 7 మంది అనుమానితులను నలుగురు రౌడీ షీటర్లను తనిఖీ చేసి వివరాలు నమోదు చేశారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు గుర్తించబడలేదని పోలీసులు తెలిపారు. స్థానిక ప్రజలు, కాలనీ పెద్దలతో సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు లేదా అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య కుటుంబాలకు ఘన సత్కారం



**పొదలకూరు, మే 30, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని మారుతి నగర్ లో వెలసియున్న అభయ ఆంజనేయ స్వామి జయంతి అనంతరం మొదటి మంగళవారం రోజున ఉభయాన్ని విజయవంతం చేసిన ఆర్యవైశ్యుల కుటుంబాలను శనివారం సాయంత్రం సత్కరించారు. ఈ ఉభయంనకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణకు సహకరించిన రాచపూటి వెంకట రమణయ్య, ధర్మపత్ని కవిత లను, అలాగే అమరా వెంకటేశ్వర్లు, ధర్మపత్ని లక్ష్మి, వారి కుమారుడు కోడలు, మహేష్ కీర్తనలను సన్మానించారు. అలాగే పూజా సామాగ్రిలకు సహకరించిన దాతలు సాతులూరు వెంకట నాగరాజు శేఖర్ ధర్మపత్ని లక్ష్మి పార్వతిలను సత్కరించారు. అభయ ఆంజనేయ స్వామి గ్రామోత్సవంలో బొమ్మలు వేషధారణలకు సహకరించిన దాత కాకుమాని చంద్రశేఖర్, ధర్మపత్ని శోభారాణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాచపూటి ధనుంజయ రావు, పైడా కామేష్, గుర్రం మీరా, మధు, పిన్నెల ప్రభాకర్, దుగ్గిశెట్టి సాయి, నున్న శివకుమార్, సీతాలం రామారావు, కాకుమాని చంద్రశేఖర్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు విరమణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**తోటపల్లి గూడూరు, మే 30, ప్రభాతవార్త :** ప్రపంచ పొగాకు విరమణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తోటపల్లి గూడూరు మండలంలోని శరత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ సీసీఎస్‌పీ నెల్లూరు ప్రాజెక్టు, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు , సిబ్బంది ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులకు పొగాకు వినియోగం వల్ల కలిగే క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు తదితర ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీసీఎస్‌పీ వైద్య బృందానికి చెందిన డాక్టర్ రాజేష్, డాక్టర్ దీప్తి పొగాకు దుష్పరిణామాలను వివరించి, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేనా గ్రేస్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా మానుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రమేష్, ఎంపీహెచ్ఎస్ సతీష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, శరత్ ఇండస్ట్రీస్ హెచ్ఆర్ మేనేజర్ పాల్సన్, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఉద్యోగులు, కార్మికులు పొగాకు వినియోగాన్ని మానేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## మల్లికార్జునపురం రైతులకు ఊరట



**తోటపల్లి గూడూరు, మే 30, ప్రభాతవార్త :** మండలంలోని మల్లికార్జునపురం ప్రాంతంలోని 30 ఎకరాల వ్యవసాయ భూములకు చెందిన 117 మంది రైతులు ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు తాళ్లూరు వెంకటరమణయ్య, జీవరత్నం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. జాఫర్ సాహెబ్ కెనాల్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చొరవతో డిస్ట్రిబ్యూటరీ నిధుల నుంచి సుమారుగా రూ.3 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రహదారి పూర్తయితే పంటల రవాణా, వ్యవసాయ యంత్రాల రాకపోకలు సులభతరం అవుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అలరించిన సంగీత విభావరి

**- నట దిగ్గజాలకు సృజన గాన నీరాజనం**

**WANTED**
Wanted Duty Doctors with MBBS Qualification,Nursing Staff & House keeping to work in IRCS Cancer Hospital, Podalakur Road, Nellore.
For Details, please
contact: 9392341714
Dr.M.Nageshwar Rao
Medical Superintendent

**నెల్లూరు వైద్యం, మే 30, ప్రభాతవార్త :** నెల్లూరు మిని టౌన్ హాల్ నందు శనివారం రాత్రి సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరినీ అలరించింది. దివంగత తెలుగు సినీ అగ్ర కథా నాయకులు నందమూరి తారక రామారావు, ఘట్టమనేని కృష్ణల జయంతి వేడుకల్లో భాగంగా, ఆ ఇద్దరు నటులు నటించిన సినిమాల్లోని మధుర గీతాలను సీనియర్ గాయనీ గాయకులు శ్రావ్యంగా ఆలపించి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ముందుగా పూల దండలతో అలంకరించిన ఎన్టీఆర్, కృష్ణల చిత్ర పటాలకు అతిథులు, గాయక బృందం, అభిమానులు తమ చేతుల మీదుగా పూలు జల్లి అగ్రనటులకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్ ప్రశంగిస్తూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను విశ్వావ్యాప్తం చేసిన తెలుగు వెలుగు ఎన్టీఆర్, మంచితనం, సాహసానికి మారుపేరైన రియల్ సూపర్ స్టార్ కృష్ణల కృషిని, పట్టుదలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోని వారి వారి రంగాల్లో ఎదగాలని పేర్కొన్నారు. వివిధ రంగాల ప్రముఖులైన డాక్టర్ మారం సుధాకర్, డాక్టర్ మాదాల వెంకటేశ్వర రావు, సైకాలాజిస్ట్ సి. హెచ్. రమేష్ బాబు, సింగంశెట్టి మురళీ మోహన్ రావు, డాక్టర్ కూరపాటి శ్యాంధన్, పార్లపల్లి నాగేశ్వరమ్మ, లాయర్ ఎన్. రేఖారాణి, నెల్లూరు సుజాత రెడ్డి, ఎన్. బలరామయ్య నాయుడు, షేక్ రియాజ్ బాష, మెదూరి మునిరాజాచారి, కోట వెంకట లక్ష్మి తదితరులు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రశంగించారు. సీనియర్ గాయకులు రాజ శేఖర్, శ్రీధర్, రామచంద్ర, స్వరూప, లక్ష్మి, విజయలక్ష్మి, ముత్తహార్ బేగం, పెంచలరెడ్డి తమ గాత్ర మాధు ర్యాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరైన ఎన్టీఆర్, కృష్ణ అభిమానులు, సంగీత ప్రియులు ఆద్యంతం కరతాళ ధ్వనులతో తమ ఆనందాన్ని, సానుకూల స్పందనను, సంఘీ భావాన్ని వ్యక్త పరుస్తూనే ఉండటం విశేషం.

## అభివృద్ధి మరిచి రాజకీయ కుట్రలకే కూటమి ప్రభుత్వం పరిమితం - కాకాణి



**తోటపల్లి గూడూరు, మే 30, ప్రభాతవార్త :** కూటమి పాలనలో అభివృద్ధి కంటే రాజకీయ కుట్రలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని కామాక్షి నగర్, తోటపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో సమావేశమయ్యారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సిమెంట్ రోడ్లు, కాలువలు, తాగునీటి వసతులు, ఇళ్ల స్థలాల పంపిణీ, గృహ నిర్మాణాలు వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ప్రస్తుతం కొత్త పనులు కనిపించడం లేదని అన్నారు. ఎన్నికల కమిషన్ చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని కాకాణి సూచించారు. ఇరిగేషన్ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారం కంటే విభేదాలు సృష్టించడం, కేసులు నమోదు చేయడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన రాయపు నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, టంగుటూరు పద్మనాభ రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు, ఈదూరు రామాచారి, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, చిరంజీవి గౌడ్, నెల్లిపూడి సునీల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆవుల సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన




**తోటపల్లి గూడూరు, మే 30, ప్రభాతవార్త:** తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వీరేంద్ర బాబు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని వరిగొండ పంచాయితీ తట్టుగొల్లపాలెం గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై పశుసంరక్షణ, ముఖ్యంగా ఆవుల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఆవులను వధించడం చట్టవిరుద్ధమని, పశువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు గ్రామస్తులకు వివరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామస్తులు కూడా పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## అర్హతలను దృష్టిలో ఉంచుకుని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌కు పదోన్నతులు కల్పించాలి



**నెల్లూరు వైద్యం, మే 30, ప్రభాతవార్త :** విద్యార్హతలను, సీనియర్టీని దృష్టిలో ఉంచుకుని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌కు పదోన్నతులు కల్పించాలని డబ్ల్యూ వెంకటరమణ డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరు హరినాధపురం పరిధిలోని ఓ ప్రైవేట్ భవనంలో అమరావతి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డబ్ల్యూ వెంకటరమణ, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చేజర్ల సుధాకర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డబ్ల్యూ వెంకటరమణ మాట్లాడుతూ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ నుండి పదోన్నతులు లేకుండానే అనేకమంది రిటైర్డ్ అవుతున్నారని, పదోన్నతుల కల్పనలో ఉన్నతాధికారులు దృష్టి సాధించాలని ఈ నెలలో కూడా పదోన్నతులు లేకుండానే పలువు రిటైర్డ్ కావడం జరిగిందని, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ (డిహెచ్ఈఓ) సమస్యలపై ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగిందన్నారు. ఆయన కూడా ఈ విషయంలో సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం స్టేట్ జనరల్ సెక్రెటరీ చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ అసోసియేషన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తూ ప్రకాశం జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్ఎమ్ గా ఉద్యోగంలో చేరి మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు గొప్పగా సేవలు అందించి ఉన్నత చదువులు కోసం సెంట్రల్ హెల్త్ ఎడ్యుకేషన్ బ్యూరో ఆఫ్ ఢిల్లీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, హెల్త్ ప్రమోషన్ ఎడ్యుకేషన్ కోర్సు రెండు సంవత్సరాలు పాటు చదివి హెల్త్ ఎడ్యుకేటర్‌గా చేరి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేకించి వ్యాధులపై విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి జిల్లా రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకొన్నారని యెనిగపాటి అనురాధ సేవలను కొనియాడారు. ఆమె సుమారు 23 సంవత్సరాలుగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా సేవలందించి మొత్తం 38 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని ఆదివారం రిటైర్డ్ కాబోతున్న యెనిగపాటి అనురాధ సేవలు అభినందనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి తరపున రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు సరోజినీ, రాష్ట్ర ట్రెజరర్ నున్న హరిప్రసాద్ ఆధ్వర్యంలో పదవి విరమణ చేయుచున్న ప్రకాశం జిల్లా పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యెనిగపాటి అనురాధను ఘనంగా సన్మానించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఐటీ విభాగం చీఫ్ ఇంజనీర్ వై.శ్రీనివాసరావు చీఫ్ గెస్ట్ గా విచ్చేసి అనురాధ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి ఎంవి విజయభాస్కర్, మీనా కుమారి, అంజమ్మ, భ్రమరాంబ, కోటేశ్వరరావు, శారద, మైత్రి తుపాకుల సుమతి, రిటైర్డ్ లెక్చరర్ ఇన్ సోషల్ సైన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి టిడిపి యువనేత సత్కారం



**వింజమూరు, మే 30, ప్రభాతవార్త :** వింజమూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాదాల ఉమామహేశ్వరావును శంఖవరం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు యువ నాయకులు భూమిరెడ్డి నరసింహారెడ్డి శనివారం ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా భూమి రెడ్డి నరసింహా రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్సై కోరారు. గ్రామాలలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా అవగాహన కల్పించాలని అసాంఘిక శక్తులను ఉపేక్షించవద్దని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎస్సై ఉమామహేశ్వరరావు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారి పట్లయినా కఠినంగా వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు.

## వెంకన్నపాలెంలో పౌర హక్కుల దినోత్సవం



**కోట, మే 30 ప్రభాతవార్త :** కోట లోని నార్తు గిరిజన కాలనీలో శని వారం పౌరహక్కుల దినోత్సవాని ్న నిర్వహించారు. ఈ సందర్భ ంగా తహశీల్దార్ కె.జయజయరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరంగా తన వద్దకు రావాలని సూచించారు. ఎస్సీల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎఇ భాస్కర్‌రావు, సూపర్‌డెంట్ శివకూమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

